'బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి'

● ఆ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఒంటెద్దు నరసింహారెడ్డి, నాయకులు

గరిడేపల్లి, ఏప్రిల్ 11: వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి కోరారు. గరిడేపల్లిలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు. ప్రజా సమస్యలపై అటు అసెంబ్లీలో, ఇటు ప్రజా క్షేత్రంలో పోరాడుతున్నట్లు చెప్పారు. రజతోత్సవ సభపై ఈ నెల 14న హుజూర్‌నగర్‌లో జరిగే నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరుకానున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో గడ్డిపల్లి గ్రామానికి చెందిన బెక్కం వినోద్‌కు మంజూరైన రూ.42 వేల చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ శంభిరెడ్డి, జిల్లా నాయకురాలు కడియం స్వప్న, మాశెట్టి శ్రీహరి, రాం సైదులు, నాయకులు సుధీర్, నాగిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నకిరేకంటి ప్రసాద్, బాణోతు వెంకటేశ్వర్లు, కుక్కడం గురవయ్య, గాలి రామకృష్ణ, శోభన్‌బాబు, వెంకటరెడ్డి, మహ్మద్, రాజమౌళి, ప్రధాని సైదులు, హేమ్లనాయక్, పెండెం వెంకటరాములు, సతీశ్, వెంకటేశ్వర్లు, చామకూరి అంజి, నగేశ్, నరేందర్‌నాయక్, గోపాల్, సుందరయ్య, బండా నర్సిరెడ్డి, అనంతు చంద్రయ్య పాల్గొన్నారు.

'అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.24 వేలు ఇవ్వాలి'

డీడబ్ల్యూఓ నరసింహారావుకు వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

సూర్యాపేట, ఏప్రిల్ 11: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.24 వేలు ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంపటి గురూజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో డీడబ్ల్యూఓ నరసింహారావుకు అంగన్‌వాడీలతో కలిసి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను క్లబ్ చేయాలని ఐసీడీఎస్ అధికారులు ఒత్తిడి చేయడం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు తాటిపాముల నాగలక్ష్మి, తంతెనపల్లి సుజాత, నాయకులు కమల, సుజాత, అనసూర్య, శారద, రజిత, జ్యోతి, రమాదేవి, చంద్రకళ, శ్రీదేవి, పద్మ, శ్యామల, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం

కోదాడ టౌన్, ఏప్రిల్ 11: కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలను శుక్రవారం ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీగా ఎండీ నయీమ్, లైబ్రరీ సెక్రటరీగా షేక్ కరీముల్లా, ట్రెజరర్‌గా కోడూరి వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ విభాగం బాధ్యుడిగా బండారు రమేశ్ బాబు, మహిళా రిప్రజెంటేటివ్‌గా ధనలక్ష్మి, ఈసీ మెంబర్లుగా ఎన్. కృష్ణమూర్తి, వెంకటాచలం, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, నవీన్‌కుమార్, కె.మురళి ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కేఎల్ఎన్.ప్రసాద్, ఎస్ఆర్‌కే.మూర్తి, సుధాకర్‌రెడ్డి, నాలం రాజన్న, కందుల కోటేశ్వరరావు, షేక్ బషీర్, వంటిపులి వెంకటేశ్, గట్ల నరసింహారావు, రామిరెడ్డి, గాలి శ్రీనివాస్‌నాయుడు, ఈదుల కృష్ణయ్య పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కోదాడ రూరల్, ఏప్రిల్ 11: ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని కోదాడ రూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి వివరాల ప్రకారం.. పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామానికి చెందిన ఎస్‌కే.సికిందర్ కోదాడ మండల పరిధి భీక్యాతండాలో 10 బస్తాల రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఆటోలో తరలిస్తుండగా కూచిపూడి గ్రామం వద్ద సివిల్ సప్లయి, రూరల్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన వాహన తనిఖీలో పట్టుబడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

నాగారం, ఏప్రిల్ 11: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని నాగారం ఎస్ఐ ఐలయ్య తెలిపారు. మండల కేంద్రంలోని సంత బజారులో శుక్రవారం సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, మాదక ద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డు వీరన్న, కళా బృందం ఇన్‌చార్జి యల్లయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 11: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు. టేకుమట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, సీసీ సునీత తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్‌రెడ్డి తుంగతుర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గుడిపాటి సైదులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

బీబీగూడెం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

చివ్వెంల, ఏప్రిల్ 11: జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని బీబీగూడెంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఇప్పటికే వరి కోతలు ప్రారంభం అయ్యాయని, అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ఆరబెట్టిన ధాన్యం తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. తేమ శాతం పరిశీలించిన అనంతరం 17 శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి కేటాయించిన మిల్లులకు తరలించాలని చెప్పారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ నర్సింహారావు, తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ సంతోశ్‌కుమార్, మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : ఎంఈఓ సలీంషరీఫ్

బడిబాటలో ఎంఈఓ సలీంషరీఫ్, ఉపాధ్యాయులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 11: ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి ఎండీ.సలీంషరీఫ్ అన్నారు. కోదాడ పట్టణంలోని ముస్లిం బజార్‌లో శుక్రవారం జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు చేపట్టిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నోట్ బుక్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యాలయాల్లో చేర్పించాలని కోరారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి : ఎంఈఓ

నూతనకల్, ఏప్రిల్ 11: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని ఎంఈఓ రాములు నాయక్ అన్నారు. మండల పరిధిలోని మిర్యాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తాసీల్దార్ ప్రసాద్‌నాయక్ తండ్రి కిష్ణునాయక్ జ్ఞాపకార్థంగా పెన్నులు, పరీక్ష ప్యాడ్లు సమకూర్చగా ఎంఈఓ చేతులమీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు దాతలు సాయం చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వాంకుడోతు వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'రైతాంగ పోరాటాలకు సిద్ధం కావాలి'

హుజూర్‌నగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 11: రైతాంగ సమస్యలపైన పోరాటాకు సిద్ధం కావాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. అఖిల భారత కిసాన్ సభ 89 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పాలకులు రైతులకు గిట్టు ధరను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దుగ్గి బ్రహ్మం, వీరయ్య, వీర మల్లు, వీరస్వామి, వెంకటి, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: ఏఐకేఎస్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చిల్కుంట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. రైతు సంఘం నాయకులు కందాల శంకర్‌రెడ్డి, కూసు సైదులు, బాణాల నర్సిరెడ్డి, అనంతుల రాఘవులు, తొట్ల హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

పాలకవీడు, ఏప్రిల్ 11: మండల కేంద్రం పాలకవీడులో శనివారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు కిష్టపాటి అప్పిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి: మఠంపల్లిలో శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, సీనియర్ నాయకుడు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పాలిటెక్నిక్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

సూర్యాపేట అర్బన్, ఏప్రిల్ 11: పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశాలకు పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19వ తేదీలోపు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా, 21 వరకు రూ.100 అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పాలిటెక్నిక్‌లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు 15 నుంచి 22 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలని, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు ఫీజు రూ.250, బీసీ విద్యార్థులు రూ.500 చెల్లించాలని వెల్లడించారు. మే 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

రెండు గడ్డి ట్రాక్టర్లు దగ్ధం

హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్ 11: విద్యుత్ తీగ తగిలి గడ్డిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు దగ్ధమైన ఘటన మండలంలోని వేపలసింగారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. వేపల సింగారానికి చెందిన కలకండ జయరాజు, అన్నెం లింగారెడ్డికి చెందిన ట్రాక్టర్ల ద్వారా వరి గడ్డిని తరలిస్తుండగా స్థానిక పశువుల హాస్పిటల్ సమీపంలోకి రాగానే లింగారెడ్డి ట్రాక్టర్‌కు విద్యుత్ సర్వీస్ వైర్ తగిలి మంటలు చెలరేగాయి. ఈ మంటలు వెనుక వస్తున్న జయరాజు ట్రాక్టర్‌కు వ్యాపించాయి. స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

తెలంగాణ రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం

మేళ్లచెర్వు, ఏప్రిల్ 11: తెలంగాణ రైతు సంఘం 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని మేళ్లచెర్వులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల నాయకుడు బద్దుల సైదులు జెండాను ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులుతో పాటు ప్రజా సంఘాల మండల నాయకులు గుండు సైదులు, మేడిపల్లి అశోక్, బావన ఆదినారాయణ, శంకర్, నాగరాజు, శంభయ్య, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తొగర్రాయి అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ్ అభియాన్'

కోదాడ రూరల్, ఏప్రిల్ 11: మండల పరిధిలోని తొగర్రాయి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐరన్ మాత్రలు, పోషకాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యురాలు నవ్య, అంగన్‌వాడీ టీచర్లు మణెమ్మ, పద్మ, అలివేలుమంగ, సునీత, ఆయాలు పాల్గొన్నారు.

'గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి'

చిలుకూరు, ఏప్రిల్ 11: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు జరిగే పోషణ పక్షం కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉపేంద్ర అన్నారు. బేతవోలులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ పక్షం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

నాగారం: పోషణ పక్షంలో భాగంగా నాగారం బంగ్లా-1 అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూపర్‌వైజర్ కె.ప్రమీల అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్ కె.హరిత పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

సూర్యాపేట అర్బన్, ఏప్రిల్ 11: సూర్యాపేట ఆర్టీసీ డిపో పరిధిలో బస్సులకు సంబంధించిన సలహాలు, సూచనలు తెలియజేయడానికి శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు 9959226306 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలను, సలహాలను తెలియజేయలని సూచించారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురికి జరిమానా

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 11: మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురిని సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ బి.వి.రమణ ఎదుట శుక్రవారం హాజరుపర్చగా నలుగురికి రూ.1,500 చొప్పున జరిమానా, మరొకరికి రూ.2 వేల జరిమానాతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాపరు. కొత్త బస్టాండ్, ఖమ్మం చౌరస్తాల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహన తనిఖీలు చేపట్టగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురు పట్టుబడినట్లు పేర్కొన్నారు. కొత్త చట్టాలు కఠినంగా ఉన్నందున ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్షలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు, ఆటో, కార్లు, భారీ వాహనాల డ్రైవర్లు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

ప్రధాని దిష్టిబొమ్మ దహనం

గరిడేపల్లి, ఏప్రిల్ 11: గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ మండలంలోని వెలిదండ గ్రామస్తులు శుక్రవారం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మేకల నాగేశ్వరరావు, చెనగాని సాంబయ్య, మాజీ సర్పంచ్ ఆదూరి కోటయ్య, వీసాల వెంకటేశ్వర్లు, రామయ్య, వెంకన్న, జగన్, రఘు, నాగరాజు, కిశోర్, వీరప్రసాద్, దుగ్గి తిరపయ్య, వీరబాబు, లింగయ్య, భరత్ పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్: గ్యాస్ ధరలను తగ్గించాలనే డిమాండ్‌తో మండల కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, మేకనబోయిన సైదమ్మ, అండం నారాయణమ్మ, భాగ్యమ్మ, అంజమ్మ, సైదమ్మ, ముత్తమ్మ, మమత, జయమ్మ, పూజిత, మౌనిక, ఎల్లమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

హనుమాన్ జయంతికి పటిష్ట భద్రత : ఎస్పీ నరసింహ

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 11: హనుమాన్ జయంతి సందర్భంగా ఉత్సవాలు జరిగే ప్రాంతాల్లో పటిష్ట పోలీస్ భద్రతా చర్యలు తీసుకుంటామని ఎస్పీ కె.నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తులకు జిల్లా పోలీసుల తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవం జరుపుకొనే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, నిర్ణీత సమయంలో కార్యక్రమాలు నిర్వహించుకొని ముగించుకోవాలని పేర్కొన్నారు. డీజేలు, బాణాసంచా ఉపయోగించవద్దని సూచించారు. ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడి అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

కుమార్తెను హత్య చేసిన తల్లికి ఉరి శిక్ష

సూర్యాపేట లీగల్, ఏప్రిల్ 11: కుమార్తెను హత్య చేసిన తల్లికి ఉరి శిక్ష విధిస్తూ సూర్యాపేట మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం.శ్యామ్‌శ్రీ శుక్రవారం తీర్పు వెలువరించారు. వివరాలిలా ఉన్నాయి.. మోతె మండలం బుర్కచర్ల ఆవాస గ్రామమైన మేకలపాటి తండాకు చెందిన బానోతు కృష్ణతో భారతి అలియాస్ లాస్య అలియాస్ బుజ్జికి వివాహమైంది. వారికి ఒక కుమార్తె జన్మించింది. అయితే, కొంతకాలం తర్వాత భారతి మానసిక స్థితి బాగోలేక పూజలు చేస్తుండేది. 2021 ఏప్రిల్ 15న కృష్ణ పని నిమిత్తం మరో గ్రామానికి వెళ్లగా భారతి, నాలుగు నెలల పాప ఇంటి వద్ద ఉన్నారు. ఈ క్రమంలోనే కృష్ణ బావమరిది ఫోన్ చేసి పాపను భారతి కత్తితో గొంతు కోసి చంపిందని చెప్పడంతో వెంటనే ఇంటికి వచ్చి చూసేసరికి పాప శవంగా కనిపించింది. దీంతో కృష్ణ మోతె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా హత్య కేసు నమోదు చేసి నిందితురాలిపై అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు అభియోగపత్రం దాఖలు చేశారు. శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ దోషికి రూ.500 జరిమానా విధించడంతో ఉరి తీయాలని తీర్పు వెలువరించారు. కాగా, ఇది వరకు గుప్త నిధుల కోసం కట్టుకున్న భర్తనే చంపేందుకు ప్రయత్నం చేసిందని భారతిపై సూర్యాపేట అసిస్టెంట్ సెషన్ న్యాయమూర్తి కోర్టులో కేసు నడువగా అందులో కూడా దోషిగా నిర్ధారిస్తూ ఏడాది జైలు శిక్ష పడింది.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం : అదనపు కలెక్టర్

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 11: వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సుధాకర్ పీవీసీ కంపెనీ సౌజన్యంతో పట్టణంలోని పది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను అదనపు కలెక్టర్, సూర్యాపేట మున్సిపల్ ప్రత్యేక అధికారి పి.రాంబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్ పీవీసీ యాజమాన్యం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మున్సిపాలిటీ సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పట్టణంలోని స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు వేసవి కాలం దృష్ట్యా స్వచ్ఛందంగా ముందుకొచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, సుధాకర్ పీవీసీ చీఫ్ అకౌంటెంట్ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కాన్పులను పెంచాలి : డీఎంహెచ్ఓ

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

గరిడేపల్లి, ఏప్రిల్ 11: గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ కోటాచలం శుక్రవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కాన్పుల శాతాన్ని పెంచేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు ఉదయం 11 గంటల లోపు పనులు ముగించుకోవాలని, అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని సూచించారు. అనంతరం టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాజియా మాట్లాడుతూ క్షయ